## ఉమ్మడి జిల్లాలో 19 నామినేషన్లు

- కొల్లాపూర్‌లో 4, జడ్చర్లలో నాలుగు
- నాగర్‌కర్నూల్, అచ్చంపేటలో నిల్
- దాఖలు చేసి వారిలో స్వతంత్ర అభ్యర్థులే ఎక్కువ

మహబూబ్‌నగర్, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నామినేషన్ల పర్వం కొనసాగుతున్నది. నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఆదివారం మినహా మిగతా రోజుల్లో ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.

మంగళవారం 5వరోజు ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా 19 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులంతా పోటాపోటీగా ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్లను దాఖలు చేస్తున్నారు. ఇంకా నామినేషన్లకు మూడు రోజులు గడువు మాత్రమే ఉంది. అధికార పార్టీకి చెందిన అభ్యర్థులంతా ఈనెల 9వ తేదీన నామినేషన్లు వేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు.. మిగతా పార్టీ అభ్యర్థులు కూడా దాదాపుగా అదే రోజు నామినేషన్ వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అధికారులు ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేస్తున్నారు.

జడ్చర్ల నియోజకవర్గంలో బహుజన ముక్తి పార్టీ నుంచి ఇమ్మడి ఆనంద్, బీజేపీ నుంచి చిత్తరంజన్‌దాస్, ఆర్.సీపీఐ నుంచి వెల్జాల్ బసవయ్య, శంకర్ నాయక్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. కొల్లాపూర్‌లో రామస్వామి, నీలం కృష్ణయ్య, తలారి బాలవర్ధన్ స్వతంత్ర అభ్యర్థులుగా, ఆది సంధ్యారాణి ధర్మ సమాజ్ పార్టీ తరపున నామినేషన్ వేశారు.

గద్వాల నియోజకవర్గంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున సుబ్బారావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన గొంగళ్ల రంజిత్ కుమార్ నామినేషన్ వేశారు.

దేవరకద్రలో స్వతంత్ర అభ్యర్థిగా రాము, ధర్మ సమాజ్ పార్టీ నుంచి జంగయ్య, కల్వకుర్తిలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నుంచి జటావత్ రామ్ చంద్రు నాయక్, సోషలిస్టు యూనీటి సెంటర్ ఆఫ్ ఇండియా కమ్యూనిస్ట్ నుంచి పాలాది కిరణ్‌కుమార్, అలంపూర్ లో స్వతంత్ర అభ్యర్థిగా మేరమ్మ, బీజేపీ తరపున మాదన్న, మక్తల్‌లో బీఎస్పీ నుంచి మ్యాదరి దశరథ్, మహబూబ్ నగర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మున్నూరు రవి, వనపర్తి లో ధర్మ సమాజ్ పార్టీ తరపున బంకల ఏలయ్య నామినేషన్లు దాఖలు చేశారు.

# గడప గడపకూ వివరించాలి

- అందుబాటులో ఉండే నాయకుడు ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి
- భారీ మెజార్టీతో గెలవడం ఖాయం మంత్రి పట్నం నరేందర్‌రెడ్డి
- రేవంత్‌రెడ్డిని కొడంగల్ ప్రజలు నమ్మరు : ఎమ్మెల్యే పట్నం నరేదంర్ రెడ్డి



కార్యకర్తల సమావేశంలో మట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

కోస్గి, నవంబర్ 7 : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్లి వివరించాలని మంత్రి మహేందర్ రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. మంగళవారం కోస్గి పట్టణంలోని పామ్‌హౌజ్‌లో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయ కులు, కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి దేశంలో ఏరాష్ట్రంలో జరగలేద న్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పథకాల ను ప్రజలకు వివరించాలన్నారు. ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియో జకవర్గాన్ని అని విధాలా అభివృద్ధి చేశారన్నారు. అభివృద్ధిని చూసి కొడంగల్‌ని యోజకవర్గ ప్రజలు ఆయన మరోసారి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమన్నారు.

ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సోమవారం కొడంగల్‌లో రేవంత్‌రెడ్డి మట్లాడిన మాటలు పచ్చి అబద్దాలన్నారు. పదేండ్లుగా కొడంగల్‌లో తిరగని ఆయనకు ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏంతెలుసన్నారు. దౌల్తాబాద్‌లో జూనియఆర్ కాలేజీ ప్రారంభమైన సంగతే ఆయనకు తెలువదన్నారు. మహబూబ్‌నగర్– చించోలి హైవే పనులు ప్రాంభమై పూర్తి దశకు చేరున్నాయన్నారు. రేవంత్‌రెడ్డి చెప్పే అబద్దాలు కొడంగల్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కొడంగల్‌లో నామినేషన్ వేసి పోతా ను కార్యకర్తలే గెలిపంచాలని చెప్పారన్నారు. ఓటు అడి గేందుకు ప్రజల వద్దకు రానోడికి వారి సమస్యలు ఎలా పరిష్కరిస్తారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధైర పడొద్దని నామినేషన్ వేశాక పూర్తి స్థా యిలో ఇన్‌చార్జీలు అందుబాటులో ఉండి అన్ని సహా య సహకారాలందిస్తారన్నారు. ఈనెల 9న మంత్రి కేటీఆర్ కొడంగల్‌కు వస్తున్న సందర్భంగా కొన్ని ప్రతి పాదనలు ఆయన ముందుకు తీసుకెళ్తామన్నారు. అందులో మద్దూ ర్‌ను మున్సిపాలిటీ, కోస్గిని రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతామన్నారు. చంద్రకల్ వద్ద స్థలం చూసి పెట్టాం కొత్త ఐటీ కంపెనీలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

అంతకు ముందు గ్రథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ జక్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి మంత్రి, ఎమ్మెల్యే స్థానిక నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథార్టీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఈజీఎస్ స్టేట్ డైరక్టర్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యాకల శిరీష, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీను, బాలేశ్, జనార్ధన్ రెడ్డి, బందెప్ప, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, నాయకులు ఓంప్రకాశ్, వర ప్రసాద్, వెంకట్‌నర్సింహులు, రాజేందర్‌రెడ్డి, అమ్మ తమ్మ దితరులు పాల్గొన్నారు.


# ప్రజా నేతకు పట్టం కట్టండి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

మరికల్, నవంబర్ 7: నారాయణ పేట నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ప్రజా నేత ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి ఓటర్లను కోరారు. మంగళవారం అప్పంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మట్లాడుతూ మరికల్ మండల అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు ప్రజలు మరోసారి పట్టం కట్టాలని కోరారు. అలాగే మండలంలోని వెంకటాపూర్, పెద్దచింతకుంట మరికల్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అశోక్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, నర్సింహులు , బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గొల్ల రాజేశ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..

ధన్వాడ, నవంబర్ 7 : అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డిని మరోసారి గెలిపించుకుందామని మందిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. మరోసారి ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఎంపీటీసీ ప్రమీలమ్మ, నాయకులు నర్సింహా రెడ్డి, గొల్ల నర్సింహులు, రాంరెడ్డి, దండుబాలప్ప తదితరులు పాల్గొన్నారు.



ఫత్తేపూర్ మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### ప్రత్యేక పూజలు

మరికల్, నవంబర్ 7: ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి మూడోసారి భారీ మెజార్టీతో గెలువాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు, రాకొండ మాజీ సర్పంచ్ గాదం మల్లేశ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ మండలం ఫత్తేపూర్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ మరికల్ మండలాభివృద్ధికి కృషి చేసిన మహానేత, మరికల్‌కు కైటెక్స్ పార్కు కోసం ప్రతిపాదనలు చేసిన ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి భారీ మోజార్టీతో గెలువాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, రామచంద్రయ్య, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధన్వాడ మండలో..

## వాలీబాల్ టోర్నమెంట్‌కు ఎంపిక

నారాయణపేట టౌన్, నవంబర్ 7: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాలమూరు యూనివర్సిటీ కబడ్డీ టీంకు ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నారాయణగౌడ్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తిరుపతి పద్మావతి మహిళా యునివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ టోర్నమెంట్‌లో పాలమూరు యూనివర్సిటీ తరపున పాల్గొంటారని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ రంగారెడ్డి, శిక్షకులు రాజ్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

## పదో తరగతి పరీక్షా ఫీజు చెల్లించాలి

పాలమూరు, నవంబర్ 7: పదో తరగతి వార్షిక పరీక్షా ఫీజు ఈ నెల 17 నుంచి చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్ మంగళవానం ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులకు రూ.125,ఫెయిల్ అయిన విద్యార్థులకు మూడే సబ్జెక్టుల వరకు రూ.110, అంతకంటే ఎక్కువ ఉంటే రూ.125, ఒకేషనల్ విద్యార్థులకు రెగ్యులర్ పరీక్షా రుసుముతో పాటు రూ.60 అదనంగా చెల్లించాలని సూచించారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పరీక్షా ఫీజును భారతీయ స్టేట్ బ్యాంకు ద్వారా చెల్లించాలని పేర్కొన్నారు.తేదీల ప్రకారం విద్యార్థుల నుంచి పరీక్షా రుసుము తీసుకొని నిర్ణీత తేదీల ప్రకారం ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, పూర్తి చేసిన నామినల్ రోల్స్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అంద జేయాలని పేర్కొన్నారు.

## వైద్యశిబిరం విజయవంతం

నవాబ్‌పేట, నవంబర్7: మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారంనిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఫోరం మండల కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శిబిరంలో వైద్యులు వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ సిటిజన్లకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డా.బీచుపల్లిగౌడ్, శరబలింగం, సీనియర్ సిటిజన్లు వేణునాథం, పండరీనాథ్, ప్రేమ్ సుధాకర్, రామకృష్ణగౌడ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.